‘1098’పై విస్తృత ప్రచారం చేయాలి
కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

అధికారులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 30: చైల్డ్‌లైన్ హెల్ప్‌లైన్–1098పై విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్ తన సమావేశమందిరంలో జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల అక్రమ రవాణా, బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, మాదకద్రవ్యాల అమ్మకం మొదలగు అంశాలు గురించి సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్‌లైన్ హెల్ప్‌లైన్–1098కు తెలపాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పీ శ్రీజ, డీ మధుసూదన్‌నాయక్, డీఆర్డీవో సన్యాసయ్య, డీడబ్ల్యూవో కే రాంగోపాల్‌రెడ్డి, డీసీపీవో విష్ణువందన తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సీపీ

పోలీసులతో మాట్లాడుతున్న కమిషనర్ సునీల్‌దత్

బోనకల్లు, సెప్టెంబర్ 30: బోనకల్లు పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ సోమవారం సందర్శించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో రోల్ క్లారిటీ ఉండాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే అర్జీల విచారణ కోసం అప్పగించే బాధ్యతలను సెక్టార్ పోలీస్ అధికారులకు సీరియస్‌గా తీసుకొని విచారణ చేపట్టాలన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. సరిహద్దు రాష్ర్టాల నుంచి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరాటౌన్, సెప్టెంబర్ 30: రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డిని వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పరామర్శించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సోమవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పలు కుటుంబాలకు పరామర్శ

లక్ష్మి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

బోనకల్లు, సెప్టెంబర్ 30: మండలంలో పలుకుటుంబాలను సోమవారం జడ్పీ మాజీచైర్మన్ లింగాల కమల్ రాజు పరామర్శించారు. తొలుత తూటికుంట్ల గ్రామంలో వేమురి ప్రసాద్ తల్లి సాదినేని సారదయ్య స్వల్ప అస్వస్థత ఉండటంతో పరామర్శించారు. ముష్టికుట్ల గ్రామంలో పండగ లక్ష్మి ఇటీవల మృతిచెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు బంధం శ్రీనివాసరావు, చిత్తారు నాగేశ్వరరావు, బాణోతు కొండ, మోదుగుల నాగేశ్వరరావు, షేక్ హుస్సేన్, వెంగళ కనకయ్య, పారా ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు ఉన్నారు.

నర్సింహారావుకు బీఆర్ఎస్ నాయకుల నివాళి

మధిర రూరల్, సెప్టెంబర్ 30: మండలంలోని మాటూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కూటం కోటేశ్వరరావు తండ్రి కూటం నర్సింహారావు ఇటీవల మృతిచెందారు. సోమవారం మాటూరు గ్రామంలో జరిగిన పెద్దకర్మలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు పాల్గొని నర్సింహరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళి అర్పించిన వారిలో రావూరి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు పల్లపోతు వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, మేడిశెట్టి నాగేశ్వరరావు ఉన్నారు.

మంగ్త్యకు బీఆర్ఎస్ నాయకులు నివాళి

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30: మండలంలోని ఇస్లావత్‌తండాలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఇస్లావత్ సక్రాం తండ్రి ఇస్లావత్ మంగ్త్య(65) అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, తిరుమలాయపాలెం సొసైటీ చైర్మన్ చావా వేణు, ఆర్మీ రవి, బోడ మంచానాయక్‌లు మంగ్త్య మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతివ్యక్తం చేశారు.

రాఘవులు మృతికి నివాళి

వేంసూరు, సెప్టెంబర్ 30: మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన చల్లారి రాఘవులు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి సోమవారం పరామర్శించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దుద్దిపూడి గ్రామానికి చెందిన మోరంపూడి సత్యనారాయణ దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీలింగ్ ఫ్యాన్‌ల వితరణ

కూసుమంచి, సెప్టెంబర్ 30: మండలంలోని నానుతండాలో ఇటీవల వరదలకు నష్టపోయిన 33 కుటుంబాలకు తులసీ టోమోబైల్స్ అధినేత మాధవరావు సోమవారం సీలింగ్ ఫ్యాన్‌లను అందజేశారు. తహసీల్దార్ సురేశ్ కుమార్, ఎంపీఈవో రామచంద ర్‌రావు, నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

రేపు బతుకమ్మ సంబురాలు

పెనుబల్లి, సెప్టెంబర్ 30: మండల పరిధిలోని వీఎం.బంజర శ్రీరాజసాయి మందిరం ఆవరణలో అక్టోబర్ 2 నుంచి బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమవుతున్నట్లు ఆలయ చైర్మన్ జెన్నారెడ్డి విజయనరసింహారెడ్డి సోమవారం తెలిపారు. 2న వెంపల చెట్టు నాటి బతుకమ్మ ఆటపాటలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు శ్రీదేవీ శరన్నవరాత్రులు పూజా కార్యక్రమాలు, బతుకమ్మ ఉత్సవాలు ఉల్లాసంగా, సంతోషంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

బోనకల్లు: వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్ష నాయకులు, ముదిగొండ: దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

ముదిగొండ, సెప్టెంబర్ 30: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ సునీత ఎల్జిబెత్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడు తూ ఆయా శాఖలకు వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించి వివరాలు తమకు తెలపాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ స్వామి పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా ఓటర్ల లిస్టు

బోనకల్లు, సెప్టెంబర్ 30: బోనకల్లు గ్రామ ఓటర్ లిస్ట్‌లోని ఓటర్ల పేర్లు ఇళ్ల సీరియల్ ప్రకారం ఒక క్రమ పద్ధతిలో కాకుండా అస్తవ్యస్తంగా ఉండడం వల్ల ఎన్నికల్లో పోటీచేసే వ్యక్తికి ఓటర్లను గుర్తించడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అఖిలపక్ష నాయకులు అన్నారు. బోనకల్లు గ్రామ అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్, ఎంపీడీవో వెంకటసుబ్రమణ్యాశాస్త్రి, గిర్దావార్ బానోత్ లక్ష్మణ్‌కు వినతి పత్రం అందజేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ఓటరు లిస్ట్ సరిచేయాలని కోరారు.వినతపత్రం అందజేసిన వారిలో వైస్ఎంపీపీ గుగులోత్ రమేశ్, అఖిలపక్ష నాయకులు ఉప్పల శ్రీను, తెల్లాకుల శ్రీనివాస్, బిళ్లా విశ్వనాథం, గుగులోత్ నాగేశ్వరరావు, తేళ్లూరి రమేశ్ ఉన్నారు.

కేజీబీవీలో సమస్యలపై ప్రజావాణిలో వినతి

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో బీఎస్పీ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మట్టే నాగేశ్వరావు, కొమ్ము పూలె పాల్గొన్నారు.

సింగరేణి ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ సిబ్బంది పాత్ర కీలకం

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 30: మండల పరిధిలోని సింగరేణి జేవీఆర్. కిష్టారం ఉపరితల గనుల పరిధిలో విధులు నిర్వరిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది సింగరేణి ఆస్తుల పరిరక్షణలో నిబద్ధతతో వ్యవహరించాలని కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారి శ్రీనివాసరావు సూచించారు. జేవీఆర్. ప్రాజెక్టు ఆఫీసులో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సెక్యూరిటీ ఉద్యోగం పొందినవారు విధి నిర్వహణలో గని ఉన్నతాధికారుల సూచనల మేరకు సింగరేణి ఆస్తుల పరిరక్షిస్తూ విధులు నిర్వర్తించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సెక్యూరిటీ సీనియర్ ఇన్‌స్పెక్టర్ అజముద్దీన్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ రాజయ్య, జమేదర్లు విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పట్ల అలసత్వం తగదు

సత్తుపల్లి, సెప్టెంబర్ 30: ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం తగదని, పెం డింగ్‌లో ఉన్న డీఏలు, బి ల్లులు, పీఆర్‌సీలను సత్వ రం ప్రకటించేందుకు చర్య లు తీసుకోవాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. సోమవారం కల్లూరు ప్రభుత్వ కళాశాలలో 11వ మండల మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లోనే రెండు డీఏలను ప్రకటిస్తామని, 6 నెలల్లో మెరుగైన పీఆర్‌సీ ప్రకటిస్తామని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తామని చెప్పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నప్పటికీ మొదటి తేదీకి జీతాలు చెల్లించడం తప్ప మిగిలిన సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, విజయ్‌కుమార్, శ్రీనివాస్, సతీష్, వీ.వీ.రామరావు పాల్గొన్నారు.

3నుంచి దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 30: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి, ఆలయ కార్యనిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న సర్వాంగాభిషేకం, నూతన వస్త్రాలంకరణ తీర్థపుబిందె తెచ్చుట, యాగశాల ప్రవేశం, సాయంత్రం 6.30గంటలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, నందిని దంపతులచే జ్యోతిప్రజ్వలన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 4న కలశస్థాపన, గణపతిహోమం, 5న పురుషసుక్త, శ్రీసూక్త హోమం, 6న సామూహిక కుంకుమార్చన, నవగ్రహ హోమం, 7న ఏకాదశ రుద్రాభిషేకం, రుద్ర హోమం, 8న మాన్యసూక్తహోమం, 9న సా మూహిక శ్రీచండీహోమం, 10న చండీహోమం, 11న చండీహోమం ముగింపు, మహాపూర్ణాహుతి, 12న శమీపూజ, తదితర పూజలు జరుగుతాయన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

సత్తుపల్లి, సెప్టెంబర్ 30: మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని 15వ బెటాలియన్ కమాండెంట్ పీజేపీసీ ఛటర్జీ అన్నారు. మండల పరిధిలోని జంగారం 15వ బెటాలియన్‌లో ఎస్‌సీటీపీ ఎస్ఎస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ గేమ్స్‌ను ప్రారంభించామని, ప్రతిఒక్కరూ ఈ పోటీల్లో పాల్గొని వారి శారీరక సామర్థ్యాన్ని, మానసిక ప్రశాంతతను పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రంగారెడ్డి, అధికారులు, హోంగార్డులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థినుల ఎంపిక

కూసుమంచి, సెప్టెంబర్ 30: ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన అడర్–14, అండర్–17 బాలికల ఖోఖో పోటీల్లో మండలంలోని చేగొమ్మ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు ఎంపికయ్యారు. అండర్–17లో 9వ తగరతి చదువుతున్న అక్షర, అండర్–14లో 7వ తరగతి చదువుతున్న సిధు, రుషిక ఎంపికయ్యారు. వీరిని హెచ్‌ఎం టీ రాధాకృష్ణ, పీఈటీ పీ రాజు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

పదవీ విరమణ ఉద్యోగానికే..

పెనుబల్లి, సెప్టెంబర్ 30: పిల్లలు దేవుళ్లతో సమానమని, ప్రతి ఒక్కరూ తారతమ్యం బేదం లేకుండా సేవల్లో ముందుంటామని సీడీపీవో నిర్మలాజ్యోతి అన్నారు. సోమవారం కల్లూరు ప్రాజెక్టు పరిధిలోని పేరువాంచ సెక్టార్‌లోని పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను ఆమె బత్తులపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఇప్పటి వరకు పిల్లలకు, గర్భిణులు, బాలింతలకు, చిన్నారులకు సేవలు అందించాలన్నారు. పదవీవిరమణ ఉద్యోగానికే కానీ సేవకు కాదన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ దొడ్డపునేని భవానీ, అంగన్‌వాడీ టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీగా పాలేరు
జాతీయ స్థాయిలో ఎంపికకు ప్రతిపాదన

రిజిష్టర్‌ను పరిశీలిస్తున్న పీఆర్ అసిస్టెంట్ కమిషనర్, కృష్ణన్, డీఎల్‌పీవో రాంబాబు

కూసుమంచి, సెప్టెంబర్ 30 : 2023–24 సంవత్సరానికి గాను పరిపాలనతోపాటు అన్ని విభాగాల్లో చేపట్టిన పనులు, వాటి ప్రగతి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్న అధికారులు పాలేరు గ్రామ పంచాయతీని రాష్ట్రంలోనే ఉత్తమ పంచాయతీగా ఎంపిక చేశారు. అంతేకాక జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీల ఎంపిక విభాగంలో ప్రతిపాదన కోసం పంచాయతీరాజ్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణన్ సోమవారం పాలేరును పరిశీలించారు. పంచాయతీ పరిధిలో చేపట్టిన పనులు, సుపరిపాలన, పన్నుల సేకరణ, పారిశుధ్యం, సంత నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధులు, కాల్వల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, తడి, పొడి చెత్తను వేరు చేయడం, వైకుంఠధామం, పార్కు, నర్సరీ ఇలా అన్ని విభాగాల్లో చేపట్టిన పనులను ఏసీ తనిఖీ చేశారు. సిబ్బంది జీతభత్యాలు, పనితీరు, గ్రామ పంచాయతీ భవనం తదితరాలను పరిశీలించి సూచనలు చేశారు. డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీఈవో రామచందర్‌రావు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

బోనకల్లు పంచాయతీని సందర్శించిన జాయింట్ కమిషనర్

బోనకల్లు, సెప్టెంబర్ 30: మండలంలోని బోనకల్లు గ్రామపంచాయతీని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ కమిషనర్ కృష్ణన్ సోమవారం సందర్శించారు. నేషనల్ పంచాయతీ అవార్డులో భాగంగా పంచాయతీలో స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు, రికార్డులను పరిశీలించి శాఖల కార్యాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వసతులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి, డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

కులం, మతం లేకుండా మా వంతు సాయం

మాట్లాడుతున్న డైరెక్టర్, పాస్టర్ సురేష్

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 30: అకాల వరదలతో నిరాశ్రయులైన బాధిత 5వేల కుటుంబాలకు ఖమ్మం పీఠాధిపతి నగిలి ప్రకాశ్ సూచనల మేరకు ఖమ్మం మేత్రాసన సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కులం, మతం లేకుండా నిత్యవసరాలు అందజేసి అండగా నిలబడడం సంతోషంగా ఉందని సంస్థ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ దామల సురేష్ అన్నారు. సోమవారం నాయుడుపేట కరుణగిరి చర్చిలోని మేత్రాసన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నెలరోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి కరుణగిరి ప్రాంతం పూర్తిగా జలదిగ్బంధలో చిక్కుకపోవడంతో 30 సేవా సంస్థలు ముంపునకు గురయ్యాయన్నారు. రూరల్ మండలంతో పాటు, ఖమ్మం నగరంలోని అనేక కాలనీ వాసులు, ఇతర ప్రాంతాల వాసులకు రెవరెండ్ ఫాదర్ అమల్‌రాజ్, సెల్విన్‌ల ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసుకొని వారం రోజుల్లో ఐదు వేలమందికి అప్పటి నిత్యావసరాలు అందజేశామన్నారు. మలివిడతకు సంభందించి వరద బాధితులను ఆదుకునేందుకు గాను ప్రత్యేక కార్యచరణ తయారు చేశామన్నారు. సేవాసంస్థ ఆధ్వర్యంలో కరుణగిరిలో ఎల్కట్రిషియన్, కుట్టుమిషన్, బ్యూటీషియన్, బెడ్ నర్సింగ్ వంటి వాటిపై వరద బాధిత కుటుంబాలకు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. సమావేశంలో రెవరెండ్ ఫాదర్స్ పీఎస్ ఆమల్‌రాజు, సెల్విన్, శౌరీ, సుధాకర్, జయరాజ్, చార్లెస్, అమల్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలి

కొణిజర్ల, సెప్టెంబర్ 30: నాలుగు నెలలుగా తమకు వేతనం చెల్లించడం లేదని, వేతనాలు అడిగితే యాజమాన్యం దురుసుగా ప్రవర్తిస్తుందని ఆరోపిస్తూ సుమారు 22 మంది కార్మికులు బ్రిక్స్ ఫ్యాక్టరీ ఎదుట ఆందోళనకు దిగి గేటుకు తాళం వేసి ఘటన మండలంలోని లాలాపురం సమీపంలోని ర్యాన్‌కేర్ బ్రిక్స్ ఫ్యాక్టరీ వద్ద సోమవారం చోటు చేసుకుంది. కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్నేళ్లుగా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు కార్మికులు పనిచేస్తున్నారు. కాగా ఎప్పుడూ వేతనాలు ఆలస్యంగా చెల్లించే యాజమాన్యం ఈ సారి నాలుగైదు నెలలు పూర్తయినా వేతనాలు ఇవ్వకపోవడంతో పాటు, నిర్లక్ష్యపు సమాధానాలు చెప్పడంతో విసుగు చెందిన పలువురు ఫ్యాక్టరీ ఎదుట టెంట్ ఏర్పాటు చేసి గేటుకు తాళం వేసి ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకొని అక్కడకు చేరుకున్న ఫ్యాక్టరీ నిర్వాహకుడు టీ.వీ.ఆర్.చౌదరి తనకు ఏమీ పట్టన్నట్లుగా అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు కార్మికులు పేర్కొన్నారు. వేతనాలు రాక తమ బ్రతుకు భారమవుతుందని, తక్షణమే వేతనాలు చెల్లించాలని వారంతా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఎస్సైకు వివరించారు. ఒక్కొక్కరికి రూ.50 నుంచి రూ.60 వేల వరకు వేతనాలు రావాల్సి ఉన్నట్లు వారు పేర్కొన్నారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో కార్మికులు మంకెన ఉపేందర్‌రావు, గోపాలకృష్ణ, బీరెల్లి శ్రీను, సాంబ, కిరణ్, కృష్ణ, నరేష్, సతీష్, నరసింహారావు ఉన్నారు.

ఎఫ్ఎల్ఎన్ అచీవ్‌మెంట్ సర్వేను పరిశీలించిన ఎంఈవో

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 30: డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క నియోజకవర్గంలో అన్ని మండలాల్లోనూ మండలానికి ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయడంలో భాగంగా ఖమ్మం జిల్లాలోని కొన్ని ఎంపిక చేయబడిన ప్రాథమిక పాఠశాలల్లో డైట్ శిక్షణ ఉపాధ్యాయులచే విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలను అంచనా వేస్తున్నారు. సోమవారం మండలంలోని తక్కెళ్లపాడు యూపీఎస్ పాఠశాల, గోసవీడు పాఠశాలల్లో పరీక్షా నిర్వహణను డైట్ ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ, లెక్చరర్ సత్యనారాయణరాజు, ఎంఈవో బీ మురళీమోహన్‌రావు పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ ఫలితాల్లో మండలానికి ర్యాంకులు

సరిత కోటేశ్వరరావు

బోనకల్లు, సెప్టెంబర్ 30: రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో మండలంలోని గోవిందాపురం–ఎల్ గ్రామానికి చెందిన కొత్తపల్లి రమేష్ కుమార్తె సరిత ఎస్‌జీటీ విభాగంలో 34వ ర్యాంకు, గార్లపాడు గ్రామానికి చెందిన గుడికందుల కోటేశ్వరరావు స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో 14వ ర్యాంకు సాధించారు. కోటేశ్వరరావు ప్రస్తుతంగ్రామపంచాయతీ అధికారిగా పనిచేస్తున్నారు.

స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ సాధించిన సీఆర్‌పీ

బాల నర్సింహారావు

ముదిగొండ, సెప్టెంబర్ 30: డీఎస్సీ ఫలితాల్లో మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన చెందిన కాంప్లెక్స్ సీఆర్‌పీ బాల నర్సింహారావు స్కూల్ అసిస్టెంట్‌లో 14వ ర్యాంకు, ఎస్‌జీటీలో 50వ ర్యాంకు సాధించాడు. నర్సింహారావు 12 సంవత్సరాలుగా ముదిగొండ కాంప్లెక్స్ సీఆర్‌పీగా పనిచేస్తున్నాడు. నర్సింహారావును పలువురు అభినందించారు.

డీఎస్సీ ఫలితాల్లో నరేశ్‌కు 11వ ర్యాంకు

చింతకాని, సెప్టెంబర్ 30: మండలంలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన ఈలప్రోలు నరేష్‌కు డీఎస్సీ ఫలితాల్లో జిల్లా స్థాయిలో 11వ ర్యాంక్ సాధించాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఉద్యోగం సాధించానని తెలిపాడు. నరేష్‌ను గ్రామపెద్దలు, అధికారులు అభినందించారు.

డీఎస్సీ ఫలితాల్లో సునీతకు 3వ ర్యాంక్

చింతకాని, సెప్టెంబర్ 30: ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో మండలంలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన ఈలప్రోలు సునీత 3వ ర్యాంక్ సాధించింది. విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో సాగించానని, తల్లిదండ్రులు ఈలప్రోలు కృష్ణ, సావిత్రిల ప్రోత్సాహం వల్లే ఉద్యోగం సాధించానని తెలిపారు. సునీతను గ్రామ పెద్దలు, అధికారులు అభినందించారు.

డీఎస్సీలో మండలానికి ర్యాంకులు

ప్రియాంక వెన్నెల

కూసుమంచి, సెప్టెంబర్ 30: మండలంలోని జీళ్లచెరువుకు చెందిన మండవ ప్రియాంకకు డీఎస్సీ ఫలితాల్లో 11వ ర్యాంక్ వచ్చింది. ప్రియాంకకు ర్యాంకు రావటంపై జీళ్లచెరువు, కూసుమంచికి చెందిన పలువురు అభినందించారు. అదేవిధంగా నేలపట్లకు చెందిన కన్నెబోయిన నాగేశ్వరరావు కుమార్తె కన్నెబోయిన వెన్నెల ఎస్‌జీటీ ఉద్యోగం సాధించింది. తండి నాగేశ్వరరావు ఎల్ఐసీ ఏజంట్‌గా పని చేస్తున్నారు. వెన్నెలను పలువురు అభినందనలు తెలిపారు.

డీఎస్సీ ఫలితాల్లో పవిత్రకు 14వ ర్యాంకు

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 30: మండలంలోని తెట్టెలపాడు గ్రామానికి చెందిన గోకినపల్లి వెంకన్న ఉపేంద్రమ్మ దంపతుల కుమార్తె పవిత్ర 14వ ర్యాంకు సాధించి ఎస్‌జీటీ పోస్టుకు ఎంపికైంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే తాను ఉద్యోగం సాధించానని అన్నారు. ఆమెను పలువురు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సర్వజ్ఞ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ నాగేంద్రకుమార్

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 30 : రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో నగరంలోని సర్వజ్ఞ పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల డైరెక్టర్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్ సోమవారం తెలిపారు. అండర్–14, 17 ఫుట్‌బాల్, అథ్లెటిక్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారన్నారు. విద్యార్థులను డైరెక్టర్ కొలిపార నీలిమ, ఉపాధ్యాయులు అభినందించారు.

డీసెట్ రెండోవిడత ధ్రువపత్రాల పరిశీలన..

డీసెట్–2024లో అర్హత సాధించిన విద్యార్థులకు మొదటి విడతలో హాజరుకాని విద్యార్థులకు రెండోవిడత సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహిస్తున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1న డైట్ కళాశాలలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల విద్యార్థులు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కోల్పోయిన సర్టిఫికెట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 30 : వరదల్లో పదో తరగతి సర్టిఫికెట్లు కోల్పోయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించేలా చర్యలు తీసుకునేందుకు నగరంలోని పాత డీఈవో కార్యాలయంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసినట్లు డీఈవో సోమశేఖరశర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు పదో తరగతికి సంబంధించిన పత్రాలు ఏవైనా ఉంటే వాటిని తీసుకుని దరఖాస్తు సమర్పిస్తే వాటి ఆధారంగా రాష్ట్ర కార్యాలయం నుంచి సర్టిఫికెట్లు తెప్పిస్తామని డీఈవో పేర్కొన్నారు.

రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోండి

కూసుమంచి, సెప్టెంబర్ 30: రేషన్ కార్డులు లేకుండా రుణమాఫీ కాని రైతులు వ్యవసాశాఖ కార్యాలయానికి వచ్చి ప్రతీ రోజు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి రామడుగు వాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్‌లు తీసుకోని కుటుంబ నిర్ధారణ చేసుకోవాలని కోరారు.

8.5 కిలోల గంజాయి పట్టివేత

గంజాయి నిందితులతో ఎక్సైజ్ పోలీసులు

వైరాటౌన్, సెప్టెంబర్ 30: కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు యువకుల నుంచి రూ.2 లక్షలు విలువైన 8.5 కేజీల గంజాయిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. పల్లిపాడు గ్రామ సమీపంలోఎక్సైజ్ పోలీసులు ఆర్‌టీసీ బస్సులను తనిఖీ చేస్తుండగా భద్రాచలం నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్‌టీసీ బస్సులో ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తూ బ్యాగు లో గంజాయిని తరలిస్తున్నారు. పోలీస్ తనిఖీలు తెలుసుకున్న యువకులు బస్సు దిగి పల్లిపాడు సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న బ్యాగులను చెక్ చేయగా 8.5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకు న్నారు. సీఐ మమత ఎస్సై సాయిరాం యువకులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ యువకులు నెల్లూరుకు చెందిన బీటెక్ విద్యార్థులుగా గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేశామని సీఐ మమత, ఎస్సై సాయిరాం తెలిపారు.

కేసు నమోదు

చింతకాని, సెప్టెంబర్ 30: మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన జీ గాంధీపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కొప్పుల సైదులు, గాంధీ ఇరువురు కలిసి మద్యం తాగి గొడవ పడ్డారు. గాంధీ, సైదులుతో పాటు అడ్డు వచ్చిన అతని భార్యను కూడా కొట్టడంతో సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై షేక్ నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడే ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలి

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 30 : విద్యార్థునుల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎదుట కీచక ఉపాధ్యాయుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. రామకృష్ణ మాట్లాడుతూ కొంతమంది టీచర్లు విద్యార్థినులను తమ వెకిలిచేష్టలతో వేధింపులకు గురిచేసి, వారిని పాఠశాలకు రావాలంటేనే భయపడేలా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి వారిని గుర్తించి వెంటనే ఉపాధ్యాయ వృత్తి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శివనాయక్, వంశీ, మనోజ్, రాకేష్, మౌనిక, ప్రవళిక, చైతన్య, రమ్య, దివ్య, అను, సంధ్య పాల్గొన్నారు.

సీనియర్ రెసిడెంట్ పోస్టులకు ఇంటర్వ్యూలు

ఖమ్మం సిటీ, సెప్టెంబర్ 30 : ఖమ్మం గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో సీనియర్ రెసిడెంట్ పోస్టులకు సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు చాంబర్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 50 పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన నోటిఫికేషన్ ఇవ్వగా కేవలం తొమ్మిది మంది మాత్రమే హాజరుకాగా వారి సర్టిఫికెట్లను పరిశీలించారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ పరిశీలన అనంతరం ఈనెల 5వ తేదీలోపు మెరిట్ లిస్ట్‌ను ప్రకటిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు. డీఎంహెచ్‌వో డాక్టర్ వరికూటి సుబ్బారావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్‌గౌడ్, పెద్దాసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కూసుమంచి, సెప్టెంబర్ 30: రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహం ఢీ కొట్టడంతో మృతిచెందిన ఘటన మండలంలోని పాలేరులో సోమవారం చోటు చేసుకుంది. కూసుమంచి మండలం గైగోళ్లపల్లిలో ఉంటున్న భూక్యా శ్రీను(45) ఖమ్మంలోని సోదరి ఇం టికి వెళ్లి వస్తూ బస్ దిగి పాలేరు పోస్టాఫీస్ వద్ద నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికి అక్కడే మృతిచెందాడు. ప్రమాదం జరిగిన అనంతరం వెళ్లిన వాహనాల సీసీ పుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. శ్రీనుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూసుమంచి ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సత్తుపల్లి, సెప్టెంబర్ 30: మండలంలోని బత్తులపల్లి 33/11 కేవీ. విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల నిమిత్తం మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు లక్ష్మీపురం, బత్తులపల్లి, కోర్లగూడెం, కొత్తనారాయణపురం, గోకవరం పంచాయతీల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్‌శాఖ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.